## ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ

- నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు..
- మూడు సర్కిళ్లలో డివిజన్ల వారీగా కేంద్రాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఎల్బీనగర్, డిసెంబర్ 27: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అర్హులైన పేదలు ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం నుంచి ప్రారంభిస్తున్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకునేందుకు డివిజన్ల వారీగా దరఖాస్తులు తీసుకోనున్నారు. అందుకోసం డివిజన్ల వారీగా దరఖాస్తులను స్వీకరించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తారు. అభయహస్తం పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం అమలు కోసం జోనల్ వ్యాప్తంగా ఐదు సర్కిళ్లలో ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో కేంద్రాల వివరాలు ప్రకటించారు.

### ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి


మహేశ్వరం, డిసెంబర్ 27: ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామ సభల నిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి.. దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అధికారులు సమన్వయంతో గ్రామ సభలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, తాసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీవో నర్సింహులు, ఎంపీవో రవీందర్‌రెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి, విద్యుత్ ఏఈ చక్రపాణి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తాం

ఆర్కేపురం, డిసెంబర్ 27 : సరూర్‌నగర్ డివిజన్‌లో ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తామని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ తెలిపారు. బుధవారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో సరూర్‌నగర్ సర్కిల్ డీసీ అరుణ, కందుకూర్ ఆర్డీవో సూరజ్ కుమార్, జీఎం రాజేశ్వర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల కొరకు నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు సరూర్‌నగర్ డివిజన్‌లోని మండల గ్రౌండ్‌లోని వార్డ్ కార్యాలయం, వెంకటేశ్వర కాలనీ రోడ్ నంబర్.1 కమ్యూనిటీహాల్, చెరుకుతోట కాలనీ కమ్యూనిటీహాల్, డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఉదయం 8 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు ఒక పాస్ ఫొటో తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అల్మాస్‌గూడలో కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన అయప్ప మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, సర్పంచ్‌లు ముక్కెర యాదయ్య, కంది అరుణ రమేశ్, ధామస్‌రెడ్డి, మెగావత్ రాజు నాయక్, నాయకులు తదితరులు – మహేశ్వరం, డిసెంబర్ 27



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, నాయకులు కొసనం వెంకట్‌రెడ్డి, సుజాత, బి.ధనలక్ష్మి, శ్యామల, కృష్ణకుమారి, శ్వేత, మౌనిక, సాయికుమారి, విజయలక్ష్మి, సునీత, కల్పజ, నవ్య, రాజ్యలక్ష్మి, సతీశ్‌రెడ్డి, రంగారెడ్డి – మన్సూరాబాద్, డిసెంబర్ 27



ధన్యవాద సభలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రజాపాలన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# అర్హులందరూ దరఖాస్తులు చేసుకోండి

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 27: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అర్హులైన పేదలు అభయహస్తం పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణపై జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం కురుమ, బొగ్గారపు దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన ఆరు గ్యారంటీల పథకాల కోసం తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారు, కార్డులు లేని వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. పేదలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, పవన్‌కుమార్, చింతల అరుణ, రంగా నర్సింహ గుప్తా, బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి, సుజాత నాయక్, కళ్లెం నవజీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

### అందరి సహకారంతోనే అద్భుతమైన విజయం

వనస్థలిపురం, డిసెంబర్ 27: కార్యకర్తలు, నాయకుల సమష్టి కృషితోనే అద్భుతమైన విజయాన్ని సాధించామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాగర్‌రోడ్‌లోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ధన్యవాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11 డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేశారన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతంగా ఉందన్నారు. ప్రజలంతా అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. అధికారంలో లేకున్నా అభివృద్ధిలో మాత్రం రాజీ పడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేషం, దయానంద్ గుప్తా, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



ఘట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 27: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఘట్టుపల్లి గ్రామం మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం బీటీ రోడ్డు పనులను పరిశీలించి, ఘట్టుపల్లి చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు–మనబడి కార్యక్రమం ద్వారా బడుల బాగు కోసం ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని విద్యానిలయంగా మార్చి ఎంతో మార్పు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. అనంతరం మన్‌సాన్‌పల్లి నుంచి ఘట్టుపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డును త్వరగా పూర్తి చేసేందుకు స్థానికులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో 11 గొలుసుకట్ట చెరువుల అభివృద్ధికి కృషి చేసి సత్ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువుల సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అనితా ప్రభాకర్‌రెడ్డి, ధామస్‌రెడ్డి, ముక్కెర యాదయ్య, మెగావత్‌రాజునాయక్ నాయకులు జాన్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, అరవింద్‌శర్మ, ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉద్యమకారుల సంక్షేమ సంఘం కన్వీనర్ నేలకొండ శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – మహేశ్వరం, డిసెంబర్ 27



### పార్కును తలపిస్తున్న మంత్రాల చెరువు

బడంగ్‌పేట, డిసెంబర్ 27: పచ్చగా ఉందని పార్కు అనుకుంటే పొరపాటే.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువులో ఏపుగా పెరిగిన గుర్రపు డెక్క.. భూమికి పచ్చని రంగేసినట్లు కనిపిస్తూ ఆకట్టుకుంటున్నా.. దోమలు, ముురుగు వాసనతో స్థానికులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుర్రపుడెక్కను తొలగించాలని కోరుతున్నారు.

### అల్కాపురి శంకరమఠంలో దత్త ప్రవచనాలు

ఆర్కేపురం, డిసెంబర్ 27 : కోరిన కోర్కెలు తీర్చే భగవంతుడు దత్తాత్రేయుడని ప్రముఖ ప్రవచనకర్త, శృంగేరి ఆస్థాన పౌరాణిక విద్వాన్ బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి తెలిపారు. ఆర్కేపురం డివిజన్‌లోని అల్కాపురి శృంగేరి శంకరమఠం ఆధ్వర్యంలో శ్రీగురు దత్తాత్రేయ జయంతోత్సవాల సందర్భంగా గురు దత్తాత్రేయ వైభవం సందర్భంగా ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ.. దత్త అంటే అత్యంత శక్తి వంతమైన నామమని తెలిపారు. దేవతల కష్టాన్ని తీర్చిన దేవుడు దత్తాత్రేయుడని వివరించారు. నిరంతరం దత్త పారాయణం చేస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పారు. దత్త పురాణం వింటే 1000 జన్మల పుణ్యంతో మీ కష్టాలు సకల దోషాలు తొలగి, అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శృంగేరి శంకర మఠం బ్రాంచ్ హెడ్ కొవ్విడి శ్రీనివాస్, విశ్వనాథ శోభనాద్రి, ఎడవల్లి సూర్యనారాయణ, గౌరీభాస్కర్, సూరి వ్యాస కుమార్, సుధాకర్‌శర్మ, శోభనాద్రి, మోహర్‌శర్మ, శివరామకృష్ణ, మణిశ్రీ, సురేంద్రనాథ్, భాస్కర్‌వర్మ తదితరులు ఉన్నారు.



గురు దత్తాత్రేయ వైభవం ప్రవచనాలు చేస్తున్న బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి